క్లుప్తంగా

శ్రీరామనవమి శుభాకాంక్షలు


డాక్టర్ ఆదిమూలపు సురేష్


దద్దాల నారాయణ యాదవ్

సింగరాయకొండ/కనిగిరిరూరల్: ప్రజలకు వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో సర్వదోషాలు తొలగి, సర్వశుభాలు కలగాలని ఆకాంక్షించారు.

13న పామూరులో జేవీవీ జిల్లా శిక్షణ తరగతులు

పామూరు: స్థానిక ఎస్‌వీ జూనియర్ కళాశాలలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటల నుంచి జరగనున్న జేవీవీ జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ తిరివీది చెన్నకృష్ణ తెలిపారు.స్థానిక చైతన్య నర్సింగ్‌హోంలో జేవీవీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్‌టీ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్యనేతల సమావేశంలో శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్లు జేవీవీ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి, మండల బాధ్యులు వెంకట్రావు, ఉదయ్, సురేష్ పాల్గొన్నారు.

కారుణ్య నియామకం ధ్రువీకరణ పత్రం అందజేత

సీఎస్‌పురం(పామూరు): మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మంకాల సత్యనారాయణశర్మ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. కారుణ్య నియామకంకింద ఆయన కుమారుడు నారాయణస్వామి అదే ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చేతులమీదుగా అందజేశారు. ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, సిబ్బంది శ్రీనివాసులు ఉన్నారు.

పిడుగుపాటుకు గొర్రెలు మృతి

వెలిగండ్ల(కనిగిరిరూరల్): మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీ కట్టకింద పల్లి గ్రామంలో బండ్లమూడి తిరుపాలుకు చెందిన జీవాలు పిడుగుపాటుకు మృతి చెందాయి. శుక్రవారం రాత్రి గొర్రెల షెడ్డుపై పిడుగు పడటంతో అందులో ఉన్న 8 గొర్రెలు చనిపోయాయి. వీటి విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు తిరుపాలు తెలిపారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లిలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలకు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా అందజేసారు.

రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తున్న నరేంద్ర మోడీ


మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

కనిగిరిరూరల్: దేశంలో అరాచక పాలన నడుస్తోందని, భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. స్థానిక ఎంహెచ్ ఆర్ స్కూల్ ఆవరణలో శనివారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ యాసీన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నేత గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ అరాచక పాలనను ప్రశ్నించినా, ఎదురించినా.. ఉక్కుపాదం మోపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఆగస్టులో సీపీఐ రాష్ట్ర మహా సభలు జరగనున్నాయన్నారు. మహాసభలను బాధ్యతగా తీసుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మండలపూజ మహోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అయ్యలూరివారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయ మండలపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రుత్వికులు గణపతిపూజ, పుణ్యాహవాచనం, వాస్తు హోమం, మంగళహారతి, కలశస్థాపన నిర్వహించి అనంతరం గణపతి మూలమంత్ర విశేష హోమం నిర్వహించారు. ముత్యాల సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డి, దర్శి ముత్యాల నారాయణరెడ్డి, ఆలయ కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాచవరం.. మురుగుమయం!


అపరిశుభ్రంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్


ట్యాంక్‌కు అల్లుకున్న పిచ్చి తీగజాతి మొక్కలు


రోడ్డుపై కట్టివేసిన పశువులు

- సైడు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం
- మురుగు కాలవల్లో నుంచి వెదజల్లుతున్న దుర్వాసన
- మాచవరంలో కనిపించని పారిశుధ్య పనులు

కందుకూరు రూరల్: గ్రామాల్లో పరిశుభ్రత ఎక్కడా కనిపించడం లేదు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు అలా వచ్చి ఫొటోలకు ఫోజులివ్వడం తప్పా చేసేందేమి లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని మాచవరం పంచాయతీ మురుగుమయంగా మారింది. సైడు కాలువలు చెత్తాచెదారంలో నిండిపోయి ఉన్నాయి. చెత్త తొలగించాల్సిన పంచాయతీ అధికారులు ఆ వైపు కన్నెతి చూడడం లేదు. కనీసం బ్లీచింగ్ పౌండర్ చల్లిన పాపాన పోలేదు. గతంలో చెత్త తొలగించకపోయినా పండగలకు పబ్బాలకు రోడ్లకు ఇరోవైపుల, మురుగు కాలువల్లో బ్లీచింగ్ చల్లి మమ అనిపించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు.

పంచాయతీల్లోని ఎస్సీ కాలనీలోకి ప్రధాన రోడ్డులోని మురుగు కాలువల దుర్వాసన వెదజల్లుతోంది. ఈ రోడ్డులోని కూడలిలో బెల్టు షాపు ఉండడంతో మద్యం తాగి ప్లాస్టిక్ గ్లాసులన్ని మురుగు కాలువలోనే పడేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ గ్లాసులతో పాటు చెత్తచెదారం కాలువలో వేయడంతో మురుగు నీరు బయటకు వెళ్లే వీలులేకుండా పోయింది. ఈ కాలువలే దోమల ఉత్పత్తికి ప్రధాన ఆవాస కేంద్రాలుగా మారాయి. దోమల ఉత్పత్తి ఎక్కువగా ఉండడంతో రాత్రి వేళల్లో దోమల దాటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం వేసవిలో ఎక్కువగా ఎండలు కాస్తుండడంతో రాత్రి వేళ్లో ప్రజలు అరుబయట నిద్రిస్తున్నారు. ఈ దోమల దాటికి బయట నిద్రించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇంట్లో పడుకుంటే ఉక్కపోత, బయట పడుకుంటే దోమలు దాటికి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల దాటికి వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయి.

అపరిశుభ్రంగా ఓవర్ హెడ్ ట్యాంక్

ఇది ఇలా ఉంటే ఎస్సీ కాలనీకి రెడ్డిపాలెంకు వెళ్లే ఓవర్ హెడ్ ట్యాక్ వద్ద అపరిశుభ్రంగా తయారైంది. కనీసం ఎప్పుడు క్లోరినేషన్ చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ట్యాంక్ నుంచి కిందకు నీరు వచ్చే పైపులకు పాచిపట్టి పేరుకుపోయి ఉంది. పైపులు లీకేజీల వల్ల ఇలా పాచిపడుతుంటే కనీసం లీకులను సరిచేయని విధంగా అధికారుల పనితీరు ఉంది. పాచిపట్టిన పైపుల ద్వారా కుళాయిలకు నీరు సరఫరా అవుతున్నాయి. అపాచి నీళల్లోకి వెళ్లి నీరు కలుషితం అయ్యే ప్రమాదం కూడా ఉంది. ట్యాంకుకు తీగజాతి పిచ్చి మొక్కలు పెరుగుతున్నా పట్టించుకోరు. ట్యాంక్ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉంది.

దీనిపై పంచాయతీ కార్యదర్శి హనుమంతరావును వివరణ కోరగా ట్యాంక్‌ను పరిశీలించి పరిశుభ్రం చేయిస్తానన్నారు. అదే విధంగా మురుగు కాలువలు పరిశుభ్రంతోపాటు రోడ్లపై గేదెలు కట్టేస్తుంటే పరిశీలి చర్యలు తీసుకుంటామన్నారు.

జగ్జీవన్‌రామ్ మహోన్నత వ్యక్తి


సింగరాయకొండలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో డాక్టర్ సురేష్


పామూరులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

సింగరాయకొండ: రాజకీయ దురంధరుడు, సామాజిక సంఘకర్త, దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రదానం చేయాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్లో శనివారం డాక్టర్ బాబూజీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కేంద్రమంత్రిగా ఎన్నో శాఖలు నిర్వహించి తనదైన ముద్ర వేశాడని, ఉప ప్రధానిగా అత్యున్నత పీఠాన్ని అలంకరించాడని కొనియాడారు. ప్రజలకు ఆహారభద్రత కల్పించిన గొప్పవ్యక్తి అని అన్నారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పఠాన్ రియాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు యనమల మాధవి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలీం, పి.శ్రీనివాసులరెడ్డి, పాడిబండ్ల కోటేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదం శెట్టి గుప్తా, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, షేక్ కరీం, షేక్ అబ్దుల్లా, పాస్టర్ అశోక్, వాయిల తాతయ్య, రాపూరి ప్రభావతి, బుజ్జమ్మ, మాదాల శంకర్, ఆదిపోగు యజ్ఞదత్తు, ఆదిపోగు మాలకొండయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎస్పీ ఏఆర్ దామోదర్ పాల్గొని నివాళులర్పించారు. తరువాత పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేసి పోలీసులకు తగిన సూచనలు అందజేసారు. మహిళల హెల్ప్ డెస్కును పరిశీలించి మహిళా పోలీసులకు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని, బెట్టింగ్‌రాయుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామన్నారు. సీఐ సీహెచ్ హజరత్తయ్య, సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి ఎస్సైలు బి. మహేంద్ర, నాగమల్లేశ్వరరావు, బి.మహేంద్ర పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): భారత ఉప ప్రధాని, సామాజిక సంఘ సంస్కర్త, దళిత నాయకుడు బాబు జగజ్జీవన్‌రామ్‌కు భారతరత్న అవార్డు ప్రదానం చేసి గౌరవించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి, డాక్టర్ ఆదిమూలపు సురేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరుగుమల్లి మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. . పార్టీ రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాకా పిచ్చిరెడ్డి, పిన్నిక శ్రీనివాసులు, సర్పంచ్ కె. పున్నారావు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్మలపాటి మధుసూదనరావు, చుండూరి సురేష్, కాకి జయపాల్ పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కీర్తించారు.


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐ హజరత్తయ్య

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దేశ ఉప ప్రధానిగా 30 ఏళ్ల ఎన్నో సేవలు అందించారన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, రాచపుడి మాణిక్యరావు, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, నాగమణి, షకీల, సుస్మిత, డాక్టర్ రసూల్, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, జి.అబ్రహం లింకన్, శ్రీహరిరెడ్డి, గాలి నాగేశ్వరరావు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని వైఎస్సార్‌విగ్రహానికి కాంగ్రెస్, టీడీపీ, దళిత హక్కుల పోరాట సమితి, బీటీఏ, ఏపీటీఎఫ్, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరు గా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వీవీఆర్ మనోహర్‌రావు, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, తమ్మినేని శ్రీను, రోషన్ సందానిర, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పందిటి మోహన్, వై రవీంద్ర బాబు, సయ్యద్ యాసీన్, జీపీ రామారావు, ఖాశింవలి, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): పేదవర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్ రామ్ అని సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు తాతపుడి సురేష్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. రామిరెడ్డి, సన్నీ, భిక్షాలు, ఏసు, బాబు పాల్గొన్నారు.

పామూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు షేక్ నాయబ్‌రసూల్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. షేక్.నాయబ్‌రసూల్, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ జె.గోవిందయ్య, ఎస్సీసెల్ శ్రీరాం శ్రీను, బీసీసెల్ చెనికల శ్రీనివాసులు, పాలేటి ప్రేమ్, పట్టణ యూత్ అధ్యక్షుడు తుపాకుల ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

పొన్నలూరు: భారతదేశం గర్వించదగిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పొన్నలూరులో జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి మన్నెం చినవెంకటేశ్వర్లు, జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, కొండపి నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, చౌటపాలెం సర్పంచ్ అనుమోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: సామాజిక న్యాయ పోరాటయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు దాకా పిచ్చిరెడ్డి, పార్టీ పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, బచ్చల కోటు, ఆరికట్ల హరినారాయణ, శేఖర్‌రెడ్డి, చిన్నబ్బాయి, రాయుడు, కోటి, కొర్నేలు, చిన్న వసంతరావు, శ్రీను పాల్గొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ బాధ్యులు పందిటి విజయచంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. ప్రేమ్‌కుమార్, చిట్టి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: జగ్జీవన్‌రామ్ జయంతిని ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోడ్డు కూడలిలో పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. ఎంపీటీసీలు వరుణ్, సుబ్బారావు, కొమ్ము కోటేశ్వరరావు, కసుకుర్తి నవీన్, కమలాకర్, పాదర్తి సుమన్, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వెలిగండ్లలో నివాళులర్పిస్తున్న సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు తాతపుడి సురేష్ బాబు


పొన్నలూరులో నివాళులర్పిస్తున్న నేతలు


కొండపిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు మురళి, దాకా పిచ్చిరెడ్డి


కనిగిరిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

101 బేళ్లు తిరస్కరణ


టంగుటూరులో పొగాకు వేలం

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో 101 బేళ్లను వ్యాపారులు తిరస్కరించినట్లు వేలం నిర్వహణాధికారి ఏ. శ్రీనివాసరావు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 421 బేళ్లను తీసుకురాగా 320 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.240, సరాసరి రూ.266.75గా నమోదైంది. వేలంలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండపి: పొగాకు బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా చూడాలని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ అన్నారు. వేలం కేంద్రానికి శనివారం జగ్గరాజుపాలెం, ఎన్ఎన్ కండ్రిక, పెట్లూరు, వర్ధినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 447 బేళ్లను తీసుకురాగా 45 బేళ్లను తిరస్కరించారు.వేలంలో 14 కంపెనీల వ్యాపారులు పాల్గొన్నారు. సరాసరి ధర రూ.263.24గా నమోదైంది.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి


గోగులపల్లెలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ

సీఎస్‌పురం(పామూరు): కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని ఏడీఏ ఎగ్గోని వెంకటరమణ, ఎంపీటీసీ బొమ్మన వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పెద్దగోగులపల్లె రైతుసేవాకేంద్రంలో శనివారం ఏఓ బి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కందిపైరు సాగుచేసిన రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా తమ పంటలను రైతుసేవా కేంద్రంలో విక్రయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కంది మద్దతుధర క్వింటాకు రు.7550గా ఉందన్నారు. కందుల్లో తేమశాతం 12 కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్.సి.మాలకొండయ్య, పీఏసీఎస్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని పెట్లూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంది విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయాధికారి డి. విజయకుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 450 క్వింటాల విత్తనాలను రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసి ఏపీ మార్కెట్ వారికి పంపించామని తెలిపారు. కంది సాగు చేసిన రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఏసీఎస్ సీఈఓ నల్లపు పవన్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పద్మ, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో రాజకీయాలు చేయొద్దు

- మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్


పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలే తప్ప నీచ రాజకీయాలు చేయొద్దని కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హితవు పలికారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దళితులకు తన పాలనలో సముచిత స్థానం ఇచ్చిన నాయకుడన్నారు. పదవుల పంపిణీలో కాని, సీట్ల పంపిణీలో, నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయాన్ని పాటించారని గుర్తు చేశారు. హోం మంత్రిగా దళిత మహిళను నియమించాలని ప్రకటించి అమలు చేశారని గుర్తు చేశారు. మాల మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తూ రెండు న్నర సంవత్సరాలు మాల సామాజిక వర్గానికి చెందిన సుచరిత, మాదిగ సామాజిక వర్గానికి చెందిన తానేటి వనితను నియమించారని ఇది జగనన్నకు దళితుల పట్ల ఉన్న నిబద్ధత అని వివరించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ జరిగేటప్పుడు చట్టం చేయకుండా ఆర్డినెన్స్ మాత్రమే తీసుకువచ్చారని ఇది అవకాశవాద రాజకీయం కాదా అని ఆరోపించారు. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నాయకుడు జగనన్న అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయాన్ని చిత్తశుద్ధితో అమలు చేసిన నాయకుడు జగనన్న అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలలో ముఖ్యంగా దళితులలో అణగారిన వర్గాల వారికి న్యాయం చేయాలని, రిజర్వేషన్‌ను అడ్డుపెట్టుకుని అవకాశవాద రాజకీయాలు చేస్తే మాత్రం సహించేది లేదని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని మీరు సూచించిన ఆర్డినెన్స్ ప్రకారం రానున్న డీఎస్సీ నోటిఫికేషన్‌లో రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభలు జరుగుతున్న సమయంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేయకుండా ఆర్డినెన్స్ చేశారని నిలదీశారు. ఆర్డినెన్స్ చేయకుండా నేరుగా చట్టమే చేయవచ్చు కదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. దాదాపు 30 ఏళ్లు నష్టపోయామని ఇంకా రాజకీయాలు చేయవద్దని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.

శ్రీదేవి, వెంకటరత్నమ్మలకు నివాళులు


శ్రీదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సురేష్

జరుగుమల్లి(సింగరాయకొండ): వైఎస్సార్ సీపీ నాయకుడు, జరుగుమల్లి ఉప సర్పంచ్ దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి తల్లి శ్రీదేవి, రెడ్డిపాలెం నాయకులు సోము సుబ్బారెడ్డి తల్లి వెంకటరత్నమ్మలకు శనివారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాటికొండ రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ధాకా పిచ్చిరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కె.మధు, యువజన విభాగం అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

కోర్టు భవనాన్ని పరిశీలించిన హైకోర్టు జడ్జి


కోర్టు భవనం వద్ద మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ మన్మథరావు

సింగరాయకొండ: మండల కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగిన సూచనలు అందజేసి త్వరగా భవనాన్ని పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ ఏఆర్ దామోదర్ కలిసి పలు విషయాలపై చర్చించారు. అంతకు ముందు జస్టిస్ మన్మథరావు బింగినపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించి కేక్ కట్ చేశారు. తరువాత మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. జిల్లా జడ్జి ఏ భారతి, అడిషనల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ నిఖిల్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ సన్నెబోయిన శ్రీనివాసులు, కొల్లూరి నరశింహారావు, బక్కముంతల వెంకటేశ్వర్లు, సీఐ సీహెచ్ హజరత్తయ్య, తహశీల్దార్ టి.రవి, ఆర్అండ్‌బి ఏఈ మాధవరావు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబు


ప్రత్యేక పూజల్లో వైస్ చైర్మన్ పులి శాంతి, మహిళలు

కనిగిరిరూరల్: శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. కొత్తపేటలో ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పదో వార్షిక వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం పెండ్లి కుమారుని అలంకరించడం, ఎదురుకోల, మంగళహారతి, స్వస్తి కార్యక్రమాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు సీతారాముల వారి కల్యాణం ముత్యాల పందిరిలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మధ్యాహ్నం సోమవారం స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం, 8న సాయంత్రం వసంతోత్సవం జరుగుతాయని ఆలయ కమిటీ నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, తమ్మినేని రామిరెడ్డి, నాగేంద్రారెడ్డి తెలిపారు. స్థానిక గార్లపేట రోడ్డులోని హనుమాన్ భజన సంఘం ఆధ్వర్యంలో వసంత నవరాత్రి ఉత్సవాలు గత నెల 30 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు శ్రీవారి సన్నిధిలో సహస్రనామార్చనలు, సుందర కాండ పారాయణం, రుద్రాభిషేకాలు ఎంతో నిష్టతో జరుగుతున్నాయి. శనివారం విష్ణు సహస్ర నామపారాయణం జరిగింది. 6న ఆదివారం ఉదయం సీతారామ కళ్యాణం, 7న సీతారామ పట్టాభిషేకాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపారు.